క్లుప్తంగా

పర్యావరణాన్ని పరిరక్షించాలి



జానంపేటలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కొఠారు, జెడ్పీ చైర్‌పర్సన్

పెదవేగి : పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. శనివారం పెదవేగి మండలం జానంపేటలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన జానంపేట ప్రధాన రహదారి పక్కన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్, వైస్ చైర్మన్ పెనుమాల విజయ్ బాబు, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, జానంపేట సర్పంచ్ చల్లా చక్రధర్ రావు, మాజీ సర్పంచ్ జానంపేట బాబు, తహసీల్దార్ ఎస్ నాగరాజు పాల్గొన్నారు.

నేడు నడిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

పెదవేగి : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సచివాలయ కన్వీనర్ కేశన సతీష్ అన్నారు. పెదవేగి మండలం నడిపల్లి సచివాలయ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి రాత్రి 9.30 వరకు నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పాల్గొంటారని ఆయన చెప్పారు. ప్రజాప్రతినిధులు, సొసైటీ అధ్యక్షుడు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సతీష్ కోరారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు



పోలసానిపల్లిలో స్కూలు బ్యాగ్‌లను చిన్నారులకు అందిస్తున్న సర్పంచ్

భీమడోలు: జగనన్న విద్యా కానుక కిట్లను సద్వినియోగం చేసుకుని చిన్నారులు బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని పోలసానిపల్లి సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా అన్నారు. పోలసానిపల్లిలోని -1, 2, 3 ప్రాథమిక పాఠశాలలో శనివారం జగనన్న విద్యా కానుకలోని బ్యాగులు, షూస్, సాక్స్‌లను సుమారు 150 మంది చిన్నారులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన రహీమా బేగం మాట్లాడుతూ ప్రతి రోజు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్న ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంబటి దేవీ నాగేంద్ర ప్రసాద్, హెచ్‌ఎంలు జి.బాలభాస్కర్, మోహనరావు, కె.తులసి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు మామిడి రాటాలు, సభ్యులు, టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రధానాసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా శశిధర్



కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న శశిధర్

ఏలూరు (మెట్రో): ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధానాసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా ఎం.శశిధర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేయాలన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాల సిబ్బంది నిర్దేశించిన సమయానికి ఆసుపత్రికి హాజరై వైద్య సేవలందించేలా చూడాలని సూచించారు.

చికిత్స పొందుతూ ఆటోడ్రైవర్ మృతి

పెదవేగి: రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలై చికిత్స పొందుతూ ఆటోడ్రైవర్ మృతి చెందినట్లు ఎస్సై ఎం.లక్ష్మణ్ శనివారం చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. పెదవేగికి చెందిన ఆటోడ్రైవర్ బైగాని నాగాబాబు (28) గత నెల 25న రాట్నాలకుంట నుంచి పెదవేగి వస్తుండగా రహదారి పక్కన బండరాయి తగిలి ఆటో అదుపుతప్పి తిరగబడింది. ఈ ప్రమాదంలో నాగబాబుకు తీవ్ర గాయం కాగా, ఏలూరు ఆశ్రం ఆస్పత్రికి తీసుకువెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్టణం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. అక్కడ నుంచి అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- సోమవరప్పాడులో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



రూ. 20 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ



విజయరాయిలో మహిళకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, స్థానిక నాయకులు

దెందులూరు: సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని ప్రజలంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తున్నారని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం సోమవరప్పాడులో మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, సర్పంచ్ సరిగే నాగరాజు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి. ముఖ్య అతిథులుగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, విజయవాడ కనకదుర్గమ్మ వారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, జెడ్పీ వైస్ చైర్మన్ పీ. విజయ్‌బాబు హాజరయ్యారు. తొలుత రూ. 40లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రూ. 20లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీలకు, రూ.8.50 లక్షలతో జలజీవన్ పథకంలో నిర్మించనున్న పైపులైన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం సచివాలయ ఆవరణలో కలెక్టర్, జెడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సోమవరప్పాడులో రూ.18 కోట్లతో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై 91 శాతం మంది ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారు. 512 మందికి అమ్మ ఒడి, 500 మందికి వైఎస్సార్ బీమా, 218 మందికి డ్వాక్రా నగదు, 490 మంది కుటుంబాలకు ఇళ్ల పట్టాలతోపాటు, వైద్యశాల ఆధునీకరణ, రోడ్లు, కమ్యూనిటీ హాలు నిర్మాణంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ప్రజలందరూ టీడీపీ హయాంలో ఇచ్చిన హామీలు, జరిగిన పనులను వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు, జరిగిన పనులను బేరీజు వేసుకున్నారన్నారు. ఎవరూ ఎన్ని ప్రగల్భాలు పలికినా వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని ప్రజల హర్షధ్వానాల మధ్య ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రకటించారు. దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన్న ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ హయాంలో అభివృద్ధిపై చర్చకు సిద్ధమని టీడీపీ నాయకులకు సవాల్ చేశారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంత్, ప్రత్యేకాధికారి ఎస్ఎస్ కృపావరం, ఎంపీడీఓ ఏబీపీపీ లక్ష్మి, జగనన్న సురక్ష పథకం, ముఖ్యమంత్రి సందేశంపై సుదీర్ఘంగా వివరించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర, సర్పంచ్ సరిగే నాగరాజు, సొసైటీ చైర్మన్ వేమూరి బసవపున్నయ్య, మాజీ సొసైటీ చైర్మన్ మేకా సాంబశివరావుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ఎంపీపీలు బొమ్మనబోయిన సుమలత, బత్తుల రత్నకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు పీవీ రావు, ముంగర సంజీవ్‌కుమార్, సర్పంచ్‌లు కోటే నాగమల్లేశ్వరి కుమార్, శనపల్లి రామకృష్ణ (విష్ణు), చిలకా వెంకట సుబ్బారావు, బోదుల స్వరూప్, సొసైటీ చైర్మన్లు పాకలపాటి శ్రీనివాసరావు, కొలుసు గణపతిరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోకల రాంబాబు, వీరంకి సత్యనారాయణ, అంబటి లక్ష్మణరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావ పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సేవల్లో జిల్లా అగ్రగామి పెదవేగి

పెదవేగి : జగనన్న సురక్ష సేవల్లో జిల్లా అగ్రగామి పెదవేగి మండలం నిలిచిందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం విజయరాయిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అధ్యక్షతన ఘనంగా ప్రారంభించారు. జెడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య మాట్లాడుతూ ఈ క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. విజయరాయిలో 891 కుటుంబాలకు 746 కుటుంబాలకు, వలంటీర్లు ఇంటింటా సర్వే నిర్వహించి, 11 రకాల సేవలకు సంబంధించి 1,511 ధ్రువపత్రాలను పత్రాలను అర్హులకు అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం జానంపేటలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అర్హులకు ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జానంపేటలో 717 కుటుంబాలకు 630 కుటుంబాలను వలంటీర్లు ఇంటింటా సర్వే నిర్వహించి, 11 రకాల సేవలకు 1,392 ధ్రువీకరణ పత్రాలు కావాలంటూ అభ్యర్థనలు స్వీకరించారు. వీటిని వారం రోజుల వ్యవధిలోనే విచారణ చేసి, శనివారం 1,085 ధ్రువీకరణ పత్రాలను అందించారు. జగనన్న లేఅవుట్, ఆర్అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా 100 మొక్కలు నాటి, ట్రీగార్డ్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్‌డీఓ పెంచల కిషోర్, జెడ్పీవైస్ చైర్మన్ పెనుమాల విజయ్ బాబు, ఎంపీపీ తాతా రమ్య, బొమ్మారెడ్డి రామచంద్రారెడ్డి, లేగల శివరామకృష్ణ, గొట్టాపు నాగేంద్ర, పీబీ శ్రీనివాసకృష్ణ, కొమరపు అప్పలనాయుడు, రెడ్డెం శ్రీనివాసరెడ్డి, పులగం వేణుగోపాల్‌రెడ్డి, ఆళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, మంతెన కిషోర్, బైగాని రంగారావు, జానంపేట సర్పంచ్ చల్లా చక్రధరరావు, మాజీ సర్పంచ్‌లు జానంపేట బాబు, పి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చల్లా రమాదేవి, తాళం సురేష్, సచివాలయ మండల కన్వీనర్ కేశన సతీష్, సొసైటీ అధ్యక్షుడు, తహసీల్దార్ ఎం నాగరాజు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, ఈవోపీఆర్డీ, బీ శ్రీనివాసు, ఏపీఎం బి శరత్‌బాబు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

మత్స్యకారుల సంక్షేమానికి కృషి



మత్యకారులకు సబ్సిడీ వాహనాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: సీఎం వైఎస్ జగన్ మత్స్యకారుల అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం గణపవరంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో 60 శాతం సబ్సిడీపై చేపల రవాణా వాహనాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ వాహనాల్లో లైవ్ ఫిష్ రవాణాను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిష్ ఆంధ్ర కార్యక్రమం మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎంపీపీ అర్ధవరం రాము, మండల వైసీపీ కన్వీనర్ దండు రాము, జిల్లా ఫిషరీస్ అధికారి ఆర్ వీఎస్ ప్రసాద్, మండల మత్స్యశాఖ అధికారి ఎన్. శివరామకృష్ణ, ఎంపీడీవో జ్యోతిర్మయి, సర్పంచ్ మూర అలంకారం, మత్స్యకార సహాయకురాలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాసుబాబు పరామర్శ

భీమడోలు: ఇటీవల గుండెకు స్టంట్ వేయించుకున్న దుద్దేపూడి సర్పంచ్ నీలం శ్రీనివాసరావును శనివారం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పరామర్శించారు. ఎమ్మెల్యే వాసుబాబు దుద్దేపూడిలో సర్పంచ్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ కనమాల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, జిల్లా సాగు సలహా సంఘం చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, కోడూరుపాడు సర్పంచ్ మానుకొండ నాగేశ్వరరావు, ఎంపీటీసీ పొల్నాటి శ్రీను, స్థానిక నాయకులు రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో పేదలకు పథకాలు మరింత చేరువ

పెదపాడు: పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పథకాలు మరింత చేరువ చేసేందుకే జగనన్న సురక్ష పథకం ప్రవేశపెట్టినట్లు దెందులూరు ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్ తెలిపారు. పెదపాడు మండలంలోని కొక్కిరపాడులో జగనన్న సురక్ష పథకంలో భాగంగా చిన్న చిన్న సమస్యలు కారణంగా పేద ప్రజలకు సర్టిఫికెట్లు అందని వారికి తక్షణమే సర్టిఫికెట్లు అందించారు. ఈకార్యక్రమంలో అప్పన ప్రసాద్, రత్నకుమారి, మండల ప్రత్యేక అధికారి ఆళ్ల వెంకట విజయలక్ష్మి డీఎల్‌పీఓ పూర్ణచంద్రరావు పెదపాడు మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ అక్కినేనిగోపీ, పెదపాడు ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, పెదపాడు తహసీల్దార్ జీ విజయ్‌కుమార్ రాజు, గ్రామ సర్పంచ్ మరీదు రెడ్డియ్య ఎంపీటీసీ వీరంకి బుజ్జి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులందరికీ పథకాలు

- గడపగడపకూ ప్రభుత్వ పాలన
- వ్యవస్థల్లో విప్లవాత్మక మార్పు
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



గోపినాథపట్నంలో సర్టిఫికెట్లు లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



బావాయిపాలెంలో జగనన్న సురక్ష ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రభుత్వ యంత్రాంగాన్ని గడప వరకు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఈ రకమైన ఆలోచన 40 సంవత్సరాల అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు ఏనాడైనా చేశారా అని వాసుబాబు ప్రశ్నించారు. పేదలకు సేవ చేయాలనే దృక్పథంతో సీఎం జగన్ పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఆయన అన్నారు. శనివారం ఉంగుటూరు మండలం గోపినాథపట్నంలో జగనన్న సురక్ష పథకాన్ని ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచి పుత్సకాయల విష్ణుమూర్తి అధ్యక్షత వహించారు. వాసుబాబు మాట్లాడుతూ ఏ కారణం చేతనైనా పథకం పొందలేని వారు జగనన్న సురక్ష ద్వారా లబ్ధిపొందే అవకాశాన్ని సీఎం కల్పించారని అన్నారు. మండల స్థాయిలో ఉండే పాలనను సచివాలయాలు ద్వారా గ్రామస్థాయికి పరిపాలన తీసుకువచ్చారని అన్నారు. గడపగడపకు వలంటీర్లు వచ్చి వివరాలు సేకరించి పథకాల మంజూరు, ఉచితంగా ధ్రువపత్రాలు మంజూరు చేస్తారని అన్నారు. గోపినాథపట్నంలో 324 అర్జీలు ప్రజల నుంచి వచ్చాయని వాటిని పరిష్కరిస్తామన్నారు. ప్రజలు సీఎం జగన్‌కు ఉండాలని ఆయన కోరారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని హితవు పలికారు. 90 శాతం హామీలు అమలు చేసిన గొప్ప నాయకుడు జగన్ అని వివరించారు. మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ మాట్లాడుతూ ఉచితంగా వందలాది సేవలు మీ ముందుకు వచ్చి సర్టిఫికెట్లు అందజేస్తారని అన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభలో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు మరడ మంగరావు, సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, పంచాయతీరాజ్ అధ్యక్షుడు పుప్పాల గోపి, వ్యవసాయ సలహా మండలి జిల్లా అధ్యక్షుడు వి. వెంకటేశ్వరరావు, తహసీల్దారు వెంకటరమణ, ఎంపీడీవో ఆంజనేయులు, ఏపీవో పద్మావతి, ఎన్ఆర్ఈజీయస్ అధికార్లు, తిమ్మయ్యపాలెం సర్పంచి సింహాద్రి శ్రీదేవి మాట్లాడారు. 100 మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొబ్బరి మొక్కనాటి వాసుబాబు ప్రారంభించారు. అనంతరం పలువురికి ధ్రువపత్రాలు అందజేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న సురక్షతో భరోసా

నిడమర్రు: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష పథకం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం బావాయిపాలెంలో జగనన్న సురక్ష పథకాన్ని ఆయన ప్రారంభించారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి పథకాల లబ్ధి అందించేలా గ్రామ వలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, వ్యవసాయశాఖ జేడీ, జగనన్న సురక్ష మండల బాధ్యులు రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ కోడే కాశి, సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, సర్పంచ్ పద్మావతీబాలాజీ, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి సుబ్బారావు, పార్టీ నేతలు నాగిశెట్టి సుబ్బయ్య, గొట్టుముక్కల విశ్వనాధరాజు, సంకు పద్మాకర్ తదితరులున్నారు.

పథకాలు గడపగడపకూ అందించడమే లక్ష్యం

భీమడోలు: సంక్షేమ పథకాలను నూరుశాతం గడపగడపకూ అందించడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. దుద్దేపూడి గ్రామ సచివాలయం వద్ద శనివారం జగనన్న సురక్ష పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మండల ప్రత్యేకాధికారి ఆర్. విజయరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వాసుబాబు మాట్లాడుతూ నవరత్నాలు పథకాలను అర్హత గల ప్రతి ఒక్కరికీ అందించడమే ఈ పథకం సంకల్పమన్నారు. సురక్ష పథకంలో 11 ప్రభుత్వ సేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న 161 మందికి ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఉపాధి హామీ పథకంలో 62 మొక్కలను ఎమ్మెల్యే వాసుబాబు నాటారు. ఈ కార్యక్రమంలో కోడూరుపాడు సర్పంచ్ మానుకొండ నాగేశ్వరరావు, ఎంపీపీ కనమాల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ జూనియర్, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ,, ఎంపీటీసీ పొల్నాటి శ్రీను, సచివాలయ ఉద్యోగులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం

గణపవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరంలాంటిదని, ఈకార్యక్రమంలో ప్రజలందరికీ న్యాయం, ప్రజాసమస్యల పరిష్కారం జరగడంతోపాటు, నాణ్యమైన సేవలు ఉచితంగా అందుతాయని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం గణపవరం సచివాలయం- 3 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, మండల ఉపాధ్యక్షురాలు సలాది రత్నకుమారి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ దండు రాము, గణపవరం సర్పంచ్ మూర అలంకారం, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో జ్యోతిర్మయి, తహసీల్దార్ పమ్మిలక్ష్మి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

యోగాతో విద్యార్థులకు ఏకాగ్రత వృద్ధి



కైకరం హైస్కూల్లో మాట్లాడుతున్న లావణ్య



యోగాసనంలో విద్యార్థులు

ఉంగుటూరు: విద్యార్థులు యోగా నేర్చుకుంటే విద్యలో ఏకాగ్రత వృద్ధి చెందుతుందని ఏలూరు బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి బీకే లావణ్య అన్నారు. శనివారం కై కరం హైస్కూల్లో 9, 10 తరగుతుల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో లావణ్య మాట్లాడుతూ యోగా వల్ల స్వీయప్రేరణ, స్వీయ క్రమశిక్షణ, ఏకాగ్రత, ధారణ, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం పెరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు యోగాసనాలపై శిక్షణనిచ్చారు. బీకే సుధారాణి, ప్రథమ సహాయకులు శ్రీనివాసకుమార్, స్టాఫ్ సెక్రటరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య వృత్తి పవిత్రమైనది

భీమడోలు: వైద్యులు దేవునితో సమానమని, అలాంటి వైద్య వృత్తిని చేపట్టిన ప్రతి ఒక్కరికీ సమాజంలో గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు అన్నారు. జాతీయ డాక్టర్స్ డేను పురస్కరించుకుని శనివారం పలు స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్ల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డైమండ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు సునీత, సునీత, అల్బర్ట్‌తో పాటు పలువురిని దుశ్శాలువాలను కప్పి ఘనంగా సత్కరించారు. పీఎంపీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం.జయరామ్ ఆధ్వర్యంతో పూళ్ల పీహెచ్‌సీ వైద్యులు బి.లీలాప్రసాద్, కల్యాణి మహేశ్వరిని దుశ్శాలువాలతో సత్కరించి వారికి జ్ఞాపికలు అందించారు. పూళ్ల, ఎంఎంపురంలో 25 ఏళ్లుగా వైద్య సేవలందిస్తున్న పీఎంపీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం.జయరామ్‌ను పూళ్ల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో డైమండ్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొబ్బా రమేష్, కార్యదర్శి ఈతకోట సత్యకృష్ణ, జిల్లా క్యాబినెట్ సభ్యులు టీవీ ఉమామహేశ్వరరావు, పీవీ సత్యేంద్ర, పీఎంపీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. భీమడోలులోని వీసీ కన్వెన్షన్ హాల్‌లో భీమడోలు, ద్వారకాతిరుమల, దెందులూరు మండలాల్లో పీఎంపీ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఏలూరులోని బి.కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.



భీమడోలు సీహెచ్‌సీలో వైద్యుల బృందాన్ని సత్కరించిన డైమండ్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు

విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



అన్నేవారిగూడెం పాఠశాలలో చిన్నారుల నోట్ పుస్తకాలను పరిశీలిస్తున్న ఎంఈవో

భీమడోలు: రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తోందని భీమడోలు ఎంఈవో 2, ఎస్ఎస్ఏ ఇన్‌చార్జి ఏఎంవో ఏపీఎస్ఎస్ భాస్కర్‌కుమార్ అన్నారు. మండలంలోని భీమడోలు-1,3, దుద్దేపూడి ప్రాథమిక పాఠశాలలు, అన్నేవారిగూడెం యూపీ పాఠశాలలను శనివారం ఆయన సందర్శించారు. విద్యా పథకాల అమలుపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోరుముద్ద పథకంలో ఎండీఎం తయారీ విధానాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థుల డైరీలు, వర్క్‌బుక్స్, నోట్స్‌లను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలందించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. కిట్లలోని బ్యాగులను ఆయన పరిశీలించారు. చిన్నారులను పలు ప్రశ్నలు చేసి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. అన్నేవారిగూడెంలో లెర్న్ ఇంగ్లీష్ వర్డ్‌తో ఓ బోర్డు ఉంచడాన్ని ఆయన పరిశీలించి టీచర్లను అభినందించారు. తొలుత ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును ఎంఈవో 2 మర్యాదపూర్వకంగా కలిసారు. ఎమ్మెల్యే వాసుబాబును సత్కరించారు. హెచ్‌ఎంలు బాలిన సత్యనారాయణ, రెడ్డియ్య, శ్రీదేవి, విజయకుమారి, సీఆర్‌పీ సత్యప్రసాద్ పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణంతో పేదలకు మేలు

ఏలూరు రూరల్: చాటపర్రు రెవెన్యూ పరిధి తిమ్మారావుగూడెంలో పేదల ఇళ్ల నిర్మాణాలకు అనుకూలంగా కల్వర్టు నిర్మించారు. ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు ఆదేశాలతో సుమారు రూ.4 లక్షలు మండల పరిషత్ నిధులతో పంట కాలువపై చేపట్టిన కల్వర్టు నిర్మాణం ఇటీవల పూర్తయింది. దీనికి అనుసంధానంగా కొంతమేరకు గ్రావెల్ రోడ్డు నిర్మించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ సామగ్రి ఈ కల్వర్ట్ ద్వారా సులువుగా తరలించుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ నాయకుడు బోడిగడ్డ శ్రీను అన్నారు.

వైద్యులకు ఘన సత్కారం

ఏలూరు (టూటౌన్): డాక్టర్స్ డే సందర్భంగా రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యుడు డాక్టర్ దిరిశాల వరప్రసాద్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ తరుపున శనివారం ఘనంగా దుశ్శాలువాతో సత్కరించి మెమెంటో బహూకరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ అధ్యక్షుడు లక్కోజు గోపి మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాత్రి, పగలు తేడా లేకుండా వైద్య పరంగా సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని చెప్పారు. ప్రతినిత్యం పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న దిరిశాల వరప్రసాద్ సేవలు అభినందనీయమన్నారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన డాక్టర్ బీసీరాయ్‌ను స్మరించుకుంటూ జూలై ఒకటిన డాక్టర్స్ డే నిర్వహించుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విఠల్ కుమార్, యేసురాజు, యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉక్కుసూరి గోపాలకృష్ణ, తూర్పుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు అబ్బిరెడ్డి రంగ ముత్యాలు, నాగవంశీయుల సంఘం అధ్యక్షులు బాయి వెంకట్రావు, జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, ఆదిబాబు, మడల ప్రసాద్, యువజన నాయకులు ఈదలాడ నాని తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్‌కు సత్కారం

జిల్లా రెడ్‌క్రాస్ కార్యాలయంలో డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కే వరప్రసాదరావును రెడ్‌క్రాస్ సిబ్బంది, మానవత సభ్యులు ఘనంగా సత్కరించారు. డాక్టర్ వరప్రసాదరావు రెడ్‌క్రాస్ మెడికల్ ఆఫీసర్‌గానేకాకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బి.బెన్ని, మానవత సభ్యులు కడియాల కృష్ణారావు, రత్నాకరరావు, మేతర అజయ్ బాబు, కేవీ రమణ, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.